W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

13-10-2025






## పేద ప్రజల సంక్షేమమే ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన

పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ఏదులాపురం మున్సిపాలిటీలోని చిన్న వెంకటగిరి ప్రాంతంలో ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జిం2 కాలనీ వరకు ప్రతిపాదించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.




## మంత్రులు మానసికయుద్ధం


- డిసిసి పీఠం కోసం బట్టి వర్సెస్ పొంగులేటి
- వైరా కేంద్రంగా రాజుకున్న వేడి
- పరాకాష్టకు చేరుకున్న వర్గ పోరు

ఖమ్మం జిల్లా రాజకీయాల్లో మరోసారి కాంగ్రెస్ వర్గ పోరు గట్టిగా వినిపిస్తోంది. సాధారణంగానే వర్గ పోరుకు చిరునామాగా ఉన్న ఖమ్మం కాంగ్రెస్, తాజాగా డీసీసీ (జిల్లా అధ్యక్ష) పదవి కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వర్గాల మధ్య జరుగుతున్న "అంతర్గత బల ప్రదర్శన"తో అట్టుడుకుతోంది.




## మణుగూరు సింగరేణి ఆసుపత్రిలో వైద్యుల కొరత...

- ఇబ్బందులు పడుతున్న కార్మిక కుటుంబాలు
- ప్రసూతి, పిల్లల వైద్య నిపుణులను వెంటనే నియమించాలి..!
- కార్మికులు, కార్మిక సంఘాల డిమాండ్




## మానవత్వం మరిచిన ఖాకీ

- కట్నం కోసం భార్యను హింసించిన కానిస్టేబుల్
- మహిళా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- దళిత సంఘాలు ఆగ్రహం

ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో అత్యంత అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. భార్యాభర్తల బంధానికి, పోలీస్ వ్యవస్థకే కళంకం తెచ్చేలా వ్యవహరించిన ఒక ఏఆర్ కానిస్టేబుల్ ఉదంతమిది. గత ఏడేళ్లు ‿గా అదనపు కట్నం కోసం వేధిస్తూ, అక్రమ సంబంధం పెట్టుకున్న భర్త.. శుక్రవారం రాత్రి తన భార్యపై విచక్షణా రహితంగా దాడి చేశాడు.




## ఖమ్మం వీడివోస్ కాలనీ

# రణరంగం

- రూ. 200 కోట్ల ఆస్తి వివాదంలో పొలిటికల్ మాఫియా
- ఖమ్మం, మహబూబాబాద్ నేతల జోక్యం
- స్థానిక నేతల ఆరోపణలు..పోలీసులపైనే దాడులు!

ఖమ్మం బ్యూరో, మహా

ఖమ్మం నగర నడిబొడ్డున ఉన్న అత్యంత ఖరీదైన వీడివోస్ కాలనీ ఇప్పుడు మాఫియా కార్యకలాపాలు, బహిరంగ దాడులకు కేంద్రంగా మారి భయాందోళనలు సృష్టిస్తోంది. దాదాపు రూ.200 కోట్ల విలువైన కుటుంబ ఆస్తి వివాదంపై గత నెల రోజులుగా ఉద్రిక్తతలు నెలకొనగా, ఇటీవల పరిణామాలు ఈ సమస్యకు రాజకీయ రంగు పులుముకుని హింసాత్మక ఘర్షణలకు దారితీశాయి. అన్నదమ్ముల మధ్య మొదలైన ఈ ఆస్తి తగాదాలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఓ ప్రముఖ నేత జోక్యం చేసుకోవడం వివాదాన్ని మరింత రాజుకునేలా చేసింది. ఖమ్మం కార్పొరేటర్ మంజుల భర్త, కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని నరేందర్‌ను సదరు మహబూబాబాద్ నేత శుక్రవారం రాత్రి ఫోన్ ద్వారా తీవ్రంగా బెదిరించినట్లు సమాచారం. ఈ బెదిరింపుల పర్యవసానంగా శనివారం ఉదయం పరిస్థితి అదుపుతప్పింది.

### స్పందించిన మంత్రి తుమ్మల

ఖమ్మం వీడీవోస్ కాలనీలో జరిగిన ఘటనపై రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణ ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని మంత్రి తెలిపారు. కుటుంబ లేదా వ్యక్తిగత తగాదాలను చట్టబద్ధ మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజంలో సామరస్య వాతావరణం కొనసాగేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.





# ఆదివారం సంత సమస్యల చింత

## మురుగుపక్కనే కూరగాయల అమ్మకాలు

- ఎక్కడి చెత్త అక్కడే తాండవం
- దుర్వాసన మధ్య కొనుగోలుదారులు ఉక్కిరిబిక్కిరి
- అంతా అపరిశుభ్రం కానరాని శుభ్రత
- రాత్రి అయితే సంత ప్రాంతం మందుబాబులకు అడ్డా
- పట్టించుకోరు గబ్బు మధ్య సంత నిర్వహణ

**భద్రాద్రి బ్యూరో, మహా:** లక్షల్లో ఆదాయం.. అభివృద్ధి శూన్యం.. ఆదాయ మార్గం వైపే దృష్టి... సౌకర్యాలు కల్పించే విషయంలో నిండా నిర్లక్ష్యం.. నిత్యం సమస్యల మధ్య నిర్వహణ.. వినియోగదారులకు వ్యాపారులకు తప్పని తిప్పలు.. మురుగుపక్కనే కూరగాయల అమ్మకాలు.. ఎక్కడి చెత్త అక్కడే తాండవం.. దుర్వాసన మధ్య కొనుగోలుదారులు ఉక్కిరిబిక్కిరి.. అంతా అపరిశుభ్రం కానరాని శుభ్రత.. రాత్రి అయితే సంత ప్రాంతం మం దు బాబులకు అడ్డా.. ఎవరు పట్టించుకోరు.. గబ్బు మధ్య సంత నిర్వహణ.. సరైన మంచినీటి వసతి ఉండదు.. ఇలా చెప్పుకుంటే పోతే చెప్పలేనన్ని అన్ని సమస్యలే.. పరిష్కార విషయంలో దృష్టి పెట్టకపోవడం.. విచారకరం బాధాకరం. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ప్రకారం ప్రతి ఆదివారం జరిగే సంత సమస్యలకు చింతగా మారింది. సంత నిర్వహణ వేలపాట ద్వారా కార్పొరేషన్కు లక్షల్లో ఆదాయం వస్తున్నప్పటికీ కనీస సౌకర్యాలు కల్పించ డంలో నిండా నిర్లక్ష్యం కనిపిస్తున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వ్యాపారులకు షెడ్లు, గద్దెలు నిర్మించకపోవ డంతో నేలపైనే వ్యాపారం సాగిస్తున్నారు. ఇలాంటి పరిస్థితి వర్షాకాలంలోనైతే వ్యాపారు లకు, వినియోగాదారులకు నరకాన్ని చూ పిస్తుంది. ఎటు చూసినా దారులన్నీ బురదమ యం కావడంతో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంటుంది. కారణంగా వ్యాపారులు రోడ్లపైనే విక్రయాలు జరుపుతున్నారు. ఫలితంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. దీంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. వారంతపు సంతలో కనీస సౌకర్యాలపైన కూడా అధికారులు దృష్టి సారించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంత ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రతీఏడాది మంచి ఆదాయం చేకూరుతున్నా సౌకర్యాలపై మాత్రం శ్రద్ధ చూపడం లేదని పలువురు వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంత ప్రాంతం వద్ద తాగునీటి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. విక్రయాలు జరపడానికి షెడ్లు లేకపోవడంతో విక్రయదారులే టార్పాలిన్లు ఏర్పాటు చేసుకొని విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండకు ఎండుతూ..వానకు తడుస్తూ వ్యాపారం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కొందరు తాత్కాలిక గుడారాలను ఏర్పాటు చేసుకొని వారి సౌకర్యం కోసం మొరం వేసి చదును చేసుకుంటున్నారు. వేలం పాట ద్వారా లక్షల రూపాయల ఆదాయం చేకూరుతోంది. దీంతో వేలం పాట దక్కించుకున్న వారు వ్యాపారుల వద్ద రూ.30 మొదలుకొని రూ.50, 100 కు పైగా వసూలు చేస్తున్నారు. కానీ సదుపాయాలు మాత్రం కల్పించడంలో విఫలం అవుతున్నారని వ్యాపారులు పేర్కొంటున్నారు.

## సంతలో వ్యాపారులు చేసే డిమాండ్లు ఇవే..

సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద ప్రతి ఆదివారం నిర్వహించే సంత ప్రదేశం వద్ద వ్యాపారులకు ప్రత్యేక షెడ్లు, గద్దెలు నిర్మించాలని కోరుతున్నారు. అదనపు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలంటున్నారు. నీటి కులాల ద్వారా తాగు నీటి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కనీస సౌకర్యాలు లేకపోవడంతో వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. ఏటా ఆదాయం వస్తున్నా సౌకర్యాలు కల్పించడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యలు పరిష్కారం కావడం లేదని వ్యాపారులు, కొనుగోలుదారులు వాపోతున్నారు. దీనికితోడు ప్రదాన రహదారిపైనే సంత నిర్వహించడంతో వచ్చిపోయే వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. సమస్యలు గమనించి కార్పొరేషన్ అధికారులు పరిష్కారానికి దిశగా చర్యలు చేపట్టాలని వ్యాపారస్తులు వేడుకుంటున్నారు.





# మణుగూరు సింగరేణి ఆసుపత్రిలో వైద్యుల కొరత

## ఇబ్బందులు పడుతున్న కార్మిక కుటుంబాలు

- ప్రసూతి, పిల్లల వైద్య నిపుణులను వెంటనే నియమించాలి..!
- కార్మికులు, కార్మిక సంఘాల డిమాండ్

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఆసుపత్రిలో ప్రసూతి వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు లేకపోవడం తీవ్ర సమస్యగా మారింది. ప్రతి చిన్న సమస్యకు కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రికి వెళ్లి రావడం ఇబ్బందులకు కారణమవుతోంది. గర్భిణీ స్త్రీలకు కార్మికుల పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఉద్యోగాలకు ఎగనామం పెట్టి కొత్తగూడెం ప్రధాని ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో విధులకు హాజరు అవ్వడం వలన ఆర్థికంగా ఇబ్బందులు కూడా ఎదురవుతున్నాయని వాపోతున్నారు. ఇటీవల సింగరేణి కార్మికుడు యర్రప్ప వినయ్‌కుమార్%-%స్వాతి దంపతుల నవజాత శిశువు మృతి ఘటన మరోసారి వైద్య నిపుణులు లేని లోటును బహిర్గతం చేసిందంటూ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కార్మిక కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి.




### వైద్యుల కొరతే ప్రధాన సమస్య: నాసర్ పాషా



మణుగూరు ఏరియా సింగరేణి ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ వైద్యులు లేకపోవడమే ప్రధాన సమస్యగా నెలకొందని గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్‌డి నాసర్ పాషా అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేకంగా పిల్లల, గర్భిణీ స్త్రీల వైద్య నిపుణులు లేని కారణంతో గర్భిణీలు, పిల్లల ఆరోగ్య సమస్యలతో ఉన్నవారిని కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రికి తరలించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సంస్థకు వ్యయభారం కాగా, రోగులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. మణుగూరులోనే స్పెషలిస్టులను నియమించడమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారమని ఆయన పేర్కొన్నారు. నవజాత శిశువును కోల్పోయిన వినయ్, స్వాతి దంపతుల ఆవేదనను యాజమాన్యం సీరియస్‌గా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### సింగరేణి యాజమాన్యమే బాధ్యత వహించాలి
### టిఎన్ టియుసి నేత మేదరమెట్ల

మణుగూరు ఏరియా సింగరేణి కార్మికుడు వినయ్ భార్య స్వాతి దంపతుల నవజాత శిశువు మృతికి సింగరేణి యాజమాన్యమే బాధ్యత వహించాలని టిఎన్ టియుసి రాష్ట్ర కార్యదర్శి మేదరమెట్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏరియా ఆసుపత్రిలో పిల్లల వైద్యులు, గైనకాలజిస్ట్ వైద్యనిపుణులను నియమించాలని ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్న ఏరియా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. గర్భిణీ స్త్రీల సమస్యలకు చిన్నపిల్లల వ్యాధుల వైద్యానికి తరచూ కొత్తగూడెం వెళ్లి రావడం కార్మిక కుటుంబాలకు ఇబ్బందికరంగా ఉందని అన్నారు. ఏరియాలో యువ సింగరేణి ఉద్యోగులు అధికంగా ఉన్నారని, ఇక్కడ ప్రసూతి, పిల్లల వైద్య నిపుణులను తక్షణమే నియమించాలని సింగరేణి సిఎండి ఎన్ బలరాంకు ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

### మా పాప చనిపోయింది... మాకు న్యాయం కావాలి : బాధితుడు వినయ్

నా భార్య గర్భిణీగా ఉండి షుగర్ పేషెంట్. మేము మణుగూరు సింగరేణి ఆసుపత్రికి వెళ్లాం.అక్కడ గైనకాలజిస్ట్, చిల్డ్రన్ డాక్టర్ లేరు.కొత్తగూడెం తరలించేలోపే మా పాప చనిపోయింది.మా లాంటి పరిస్థితి ఇంకెవరికి రాకూడదు. ఆసుపత్రిలో వైద్యులు ఉంటే మా పాప బతికేది. మాకు జరిగిన అన్యాయానికి న్యాయం కావాలి.

## ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదు: రేణుకాక్షర మహిళా మండలి

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో విధులు నిర్వహిస్తున్న సింగరేణి కార్మికుడు వినయ్ భార్య స్వాతి దంపతులు నవజాత శిశువు కోల్పోవడానికి సింగరేణి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని రేణుక అక్షర మహిళా మండలి నాయకులు అన్నారు. ఆదివారం రేణుకాక్షర మహిళా మండలి ప్రతినిధులు విలేకరులతో మాట్లాడారు. ఇటువంటి సంఘటనలు ఏరియాలో మరల పునరావృతం కాకుండా యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ లేకపోవడం అత్యంత బాధాకరమ న్నారు. గర్భిణి స్త్రీల సమస్యలు చిన్నపిల్లల ఆరోగ్య సమస్యల తో పాటు షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులను వెంటనే నియమించాలని కోరారు. వినయ్ దంపతులకు ఏర్పడిన దుస్థితి ఏ కార్మిక కుటుంబానికీ రాకూడదన్నారు.



## ఎస్సీ వర్గీకరణ ఓ రాజకీయ కుట్ర

**ఖమ్మం సిటీ, మహా:** ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై దేశవ్యాప్త చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర జరిగిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అండ్ రాక్స్ డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ... దళితులకు రిజర్వేషన్ పేరుతో పడేసే ఎంగిలి మెతుకుల్లోనేనా వర్గీకరణ పేరుతో వాటాలు, సామాజిక న్యాయం ? మిగతా వాటికి అక్కర్లేదా? రేవంత్ రెడ్డి, చంద్రబాబు అనుభవించే ముఖ్యమంత్రి పదవికి సామాజిక న్యాయం అక్కర్లేదా..? వారు జనాభా దామాషా ప్రకారం ముఖ్యమంత్రి పదవులను ఇచ్చేస్తారు అని ప్రశ్నించారు..? ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్, హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే. బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని ప్రధాని మోడీ దేశం మొత్తం చేశాడని విమర్శించారు. శాస్త్రీయతలేని రాష్ట్ర జనాభా లెక్కలతో ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోందని, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ జీ అని నిలదీశారు. అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ ఉప-కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు..? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించి నిలదీశారు.



# పేద ప్రజల సంక్షేమమే ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన

## సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, మహా:** పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ఏదులాపురం మున్సిపాలిటీలోని చిన్న వెంకటగిరి ప్రాంతంలో ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జిం2 కాలనీ వరకు ప్రతిపాదించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జిం2 కాలనీ వయా ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 2 వరకు బీటీ రోడ్డును కోటి 71 లక్షలతో శంకుస్థాపన చేసుకున్నామని, ప్రజా దీవెనలతో ఏర్పడ్డ ఇందిరమ్మ ప్రభుత్వం హయాంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కోటి 53 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, 2 కోట్ల 65 లక్షల రూపాయలతో మినీ స్టేడియం నిర్మిస్తున్నామని, మంచి నీటి సరఫరా కోసం సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. వెంకటగిరి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు వయా జంగాల కాలనీ వరకు కోటి 32 లక్షలతో, ప్రకాష్ నగర్ బ్రిడ్జి నుంచి ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు వయా కోట నారాయణపురం ఇందిరమ్మ కాలనీ వరకు 2 కోట్ల 50 లక్షల రూపాయలతో, వెంకటగిరి ఎస్సీ, బిసి కాలనీ నుండి గుదిమల్ల వరకు 2 కోట్ల 4 లక్షలతో మంజూరు చేసామని, వీటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. గడిచిన 21 నెలల్లో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 12 కోట్ల 47 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం ఆర్థికంగా నష్టం చేస్తూ భారీగా అప్పులు చేసినప్పటికీ, సాకులు చెప్పకుండా ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు.



## క్వారీ రోడ్లపై దృష్టి సారించాలి

**మణుగూరు, మహా:** మణుగూరు ఏరియాలో ఇటీవల కురిసిన వర్షాకాలం కారణంగా దెబ్బతిన్న ప్రకాశం పీకేఓసి–2 గని అంతర్గత క్వారీ రోడ్లను తక్షణమే మెరుగుపరచాలని, కార్మికుల ఆరోగ్య సంరక్షణకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన గనిని సందర్శించి కార్మికుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాల సాధనలో రేయింబవళ్ళు కష్టపడుతున్న ఆపరేటర్లు దెబ్బతిన్న రోడ్ల వల్ల డిస్క్, నడుము, మోకాళ్ల నొప్పుల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్గత రోడ్లను మెరుగుపరచకపోవడం వల్ల కంపెనీ వాహనాలు తరచూ మరమ్మత్తులకు గురవుతున్నాయనీ, విలువైన సమయం వృథా అవుతోందన్నారు. ఇది సంస్థ ప్రగతిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి కార్మికుడు అంకితభావంతో పనిచేయాలని, కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్‌కుమార్, మునిగేల నాగేశ్వరరావు, సుద్దాల సంపత్‌కుమార్, ఫిట్ సెక్రటరీ ముకేశ్‌కుమార్, కొండాపురం ఫిట్ సెక్రటరీ ఇమ్రాన్, నరేష్‌కుమార్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం భజ్యాతండ గ్రామపంచాయతీ చెందిన టిఆర్ఎస్ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ సమక్షంలో విశ్వనాథపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర కాంతి, ఉపసర్పంచి భూక్య మోహన్ రావు వ్యాపారవేత అజ్మీర నరేన్-నికిత, వాంకుడోత్ బాబు లాల్ లు కాంగ్రెస్ లో చేరారు. వీరికి వైరా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీని నమ్ముకొని చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బానోత్ హిరాలాల్ కాంగ్రెస్ నాయకులు షేక్ సైదులు, గుత్తా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రునికి దాతలు సహకారంతో 1.50లక్షలు అందజేసిన నజీర్ పాషా, వీరబాబు



**తల్లాడ, మహా:** తన తోటి మిత్రునికి ఆపద వస్తే ఆ కుటుంబానికి అండగా ఉండి దాతల సహకారంతో అన్నారుగూడెం గ్రామానికి చెందిన షేక్. నజీర్ పాషా తోటి మిత్రులు గ్రానైట్ అసోసియేషన్ మెంబర్స్ ఆదుకున్నారు. ఖమ్మం పాకబండ బజారుకు చెందిన సందా సతీష్ వినాయక చవితి నిమజ్జన వేడుకల్లో భాగంగా వినాయక విగ్రహం ప్రమాదవశాత్తు అతనిపై పడటంతో వెన్నెముక విరిగింది. షేక్ నజీర్ పాషా, రేగళ్ల వీరబాబు ఖమ్మంలోని ప్రముఖ గ్రానైట్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సతీష్, నజీర్, వీరబాబు మంచి స్నేహితులు . దీంతో ప్రమాదవశాత్తు ఆయన వెన్నెముక విరిగిపోవడంతో స్నేహితుని ఆర్థిక పరిస్థితిని చూసి వారి తోటి సహచరులతో కలిసి దాతల సహకారంతో ఆ కుటుంబానికి అండగా ఉన్నారు. వెన్నెముకకు సుమారు 5 లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో అన్నారుగూడెం గ్రామానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు, ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ సభ్యులు, మార్కర్లు, తదితర తన స్నేహితులందరి నుండి 1.50 లక్షలు వసూలు చేసి ఆ కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా ఆదివారం నగదును మిత్రునికి అందించారు. ఆపత్కాలంలో ఆదుకున్న ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఖమ్మంకు నూతన శోభ



**ఖమ్మం,మహా:** కొత్తగా నిర్మించనున్న తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లా ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నూతనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు కావలసిన స్థలాల సేకరణ కోసం ఆదివారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. దేవాలయంకు సరిపడ అనువైన భూమి కోసం అధికారులతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. నగరంలోని 15వ డివిజన్ కొత్తగూడెం, అల్లీపురం లోని ప్రభుత్వ భూములు, అత్యంత ప్రాధాన్యత కలిగిన స్థలాల సేకరణ సాధ్యాసాధ్యాలపై మ్యాప్ లను పరిశీలన చేసి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

## ఓట్ చోరీ కార్యక్రమాన్ని ఖండించిన బిజెపి నేతలు



**సత్తుపల్లి,మహా:** భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఓట్ చోరీ కార్యక్రమాన్ని సత్తుపల్లి బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ వీరంరాజు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో ప్రజల సానుభూతి పొందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ చోరీ పేరుతో భారతీయ జనతా పార్టీపై బురద చల్లే కార్యక్రమాన్ని చేపడుతుందని అన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యత లేకుండా 50 సంవత్సరాల పాటు భారతదేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ ఓట్ చోరీ ప్రస్తావన తేవడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీలో శాసనసభ్యుడిగా గెలిచి బి.ఆర్.ఎస్ నేతల కొనుగోలుకు ప్రయత్నించి ఓటుకు నోటు కేసులో అభియోగం ఎదుర్కొంటున్న వ్యక్తిని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎలా చేసిందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బానోతు విజయ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శివ, కార్యదర్శి జొన్నబోయిన కార్తీక్, మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, పరస రాంబాబు, తెనాలి అశోక్, సాయి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దామోదర్ రెడ్డి దశదిన కర్మకు హాజరైన రావుల గోపి గౌడ్



**తల్లాడ, మహా :** రాష్ట్ర మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. ఆదివారం ఆయన స్వగ్రామంలో దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు రావుల గోపి గౌడ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలుత ఖమ్మంలో జరిగిన బిసి సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ముకర రవి ఉన్నారు.

# ప్రజల మౌనం పాలకుల సౌకర్యం

**అశ్వారావుపేట, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట రాజకీయాల వైఖరి ప్రజాస్వామ్యానికి అద్దం పట్టినట్లుంది. ప్రభుత్వాలు మారినా, నేతల ధోరణి మాత్రం మారడం లేదు. ఎవరు అధికారంలోకి వస్తే, వెంటనే అదే పార్టీలో చేరిపోవడం ఇక్కడి రాజకీయాల కొత్త సంస్కృతిగా మారింది. నిన్నటి వరకు నోటికి వచ్చినట్లు విమర్శలు చేసినా, ఈ రోజు అదే పార్టీ జెండా కప్పుకొని తిరగడం వీరికి బిడియం అనిపించడం లేదు. పార్టీ కోసం మొదటినుంచి కష్టపడ్డ నాయకులను పక్కన పెట్టి, కేవలం అధికార స్వార్థం కోసం పార్టీలోకి దూకినవారే ఇప్పుడు కీలక స్థానాల్లో కూర్చున్నారు. ఇక్కడ పాలన ఒక కొత్త రూపం తీసుకుంది %-% అధికారమే రాజ్యం, అభివృద్ధి పేరుతో మంజూరైన పనులు, కాంట్రాక్టులు, సదుపాయాలు కొందరి చేతుల్లోకి వెళ్లిపోయాయి. ఎవరికి పనులు ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదు అన్నది కిందస్థాయి నేతలే నిర్ణయిస్తున్నారు. వాటాల్లో వాటాలు ముందే ఖరారు చేసే ఈ దోపిడీ వ్యవస్థ వల్ల ప్రజా నిధులు కాజేయబడుతున్నాయి. ఇటీవల ఒక ఇంజనీర్ తన మనసులోని బాధను మీడియా ప్రతినిధులతో పంచుకుంటూ.. నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్లను ఎవరూ ప్రశ్నించరు. చివరికి బాధ మాదే అవుతుంది. అని వాపోయారు. ఆ వాక్యం ఒక్కటే చాలనిపిస్తుంది, అశ్వారావుపేటలో పాలన ఎంత దిగజారిందో అర్థమవ్వడానికి. రోడ్లు నాశనమయ్యాయి, పనులు ఆగిపోయాయి, ప్రజలు మౌనంగా చూస్తున్నారు. ఈ పరిస్థితికి కారణం పాలకుల నిర్లక్ష్యం, రాజకీయ దోపిడీ మాత్రమే. అధికార దాహం అనే విషం ప్రజా అభివృద్ధి శరీరాన్ని నశింపజేస్తోంది. ప్రజల ఓటు అనేది కేవలం గుర్తు వేయడం కాదు, అది ఒక బాధ్యత. ఇకనైనా ప్రజలు ఈ నీచ రాజకీయాలను తిరస్కరించకపోతే, అభివృద్ధి కల ఎప్పటికీ కలగానే మిగిలిపోతుంది. అశ్వారావుపేటకు మార్పు అవసరం ఉంది – అధికార దాహం కాదు, ప్రజా సేవే రాజకీయ ధర్మం కావాలి.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

**చింతకాని ,మహా:** చింతకాని మండల పరిధిలోనిగంధసిరి మున్నేటి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్ర మంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లను చింతకాని ఎస్ ఐ వీరేందర్ తన సిబ్బందితో కలిసి అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్లు మరియు ఓనర్ల పైన వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేసి వాహనాలను కోర్టుకు అప్పజెప్పడం జరుగు తుందని హెచ్చరించారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్

**మధిర,మహా:** ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండల ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు బంధం లక్ష్మీనారాయణ చింతకాని మండలం నాగులవంచ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.వివరాల్లోకి వెళ్తే చింతకాని మండలం నాగులవంచ పెట్రోల్ బంక్ సమీపంలో ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనంపై తండ్రి కొరకు ఢీకొనడంతో తండ్రి మృతిచెందగా కుమారునికి గాయాలయ్యాయి. ఆ సమయంలో అటుగా వెళుతున్న చింతకాని పోలీసులు.. ఏఎస్ఐ లక్ష్మణ్, బ్లూ కోల్ట్ సిబ్బంది ఆధ్వర్యంలో క్షతగాత్రులను పోలీస్ వాహనంలో హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా హాస్పిటల్ లో బైక్ పై ప్రవహిస్తున్న తండ్రి బంధం లక్ష్మీనారాయణ మృతి చెందారు.

## ఐఎస్‌జిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లోగాని శ్రీనివాస్



**కొత్తగూడెం టౌన్, మహా:** నిస్వార్థ సేవే లక్ష్యంగా పర్యావరణ పరిరక్షణ సమాజ హిత కార్యాచరణతో పని చేస్తున్న ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఐ ఎస్ జి ఎఫ్) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా లోగాని శ్రీనివాస్ ఎన్నిక అయ్యారు. ఆదివారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి చిల్డ్రన్స్ పార్కులోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కార్యాలయంలో ఐ ఎస్ జి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమ్మేళనం జరిగింది.సింగరేణి జీఎం వెల్ఫేర్ జీవి కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సేవే లక్ష్యంగా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఐ ఎస్ జి ఎఫ్ జాతీయ అధ్యక్షుడు (ఎగ్జిక్యూటివ్)మ్యాక్ మిక్కి ప్రధాన పర్యవేక్షకుడుగా పాల్గొని మాట్లాడారు. భద్రాద్రి జిల్లా నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లోగానిశ్రీనివాస్ పేరును మిక్కి ప్రతి పాదించగా ఎస్ జి ఎఫ్ నూతన జిల్లా అధ్యక్షుడుగా, ప్రధాన కార్యదర్శిలుగా ప్రమాణ స్వీకారం చేసిన పత్స రామకృష్ణారావు, చిట్టిమళ్ళ శ్వేత బ్రహ్మంచారి బలపర్చగా అందరూ ఆమోదం తెలిపారు.

# మీ గెలుపు ఓట్ల చోరీ వల్లేనా?

- దమ్ముంటే రాజీనామా చేసి గెలవండి
- కాంగ్రెస్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం,మహా:** ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఐదు నియోజకవర్గాల్లో సాధించిన విజయాలపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ విజయాలు ప్రజల తీర్పు వల్ల వచ్చాయా, లేక ఓట్ల చోరీ, ప్రభుత్వ యంత్రాంగ దుర్వినియోగం వల్ల వచ్చాయా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో కోటేశ్వరరావు కాంగ్రెస్ నాయకత్వానికి ఘాటు సవాల్ విసిరారు. "మీకు ధైర్యం, నిజాయితీ ఉంటే, మీరు గెలిచిన స్థానాలకు తక్షణమే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయండి. ప్రజలు నిజంగా మీతో ఉంటే మళ్లీ గెలవండి. అలా చేయకపోతే, మీ గెలుపు చట్టబద్ధం కాదన్నదే ప్రజల అభిప్రాయం అవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నేడు ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి, కేవలం కుటుంబాధిపత్యానికి వేదికగా మారిందని కోటేశ్వరరావు విమర్శించారు. "ఒక కుటుంబం చుట్టూ తిరిగే పార్టీ, ప్రజా విలువల గురించి మాట్లాడటమే ఆశ్చర్యం. నెహ్రూ, పటేల్, అంబేద్కర్ వంటి నాయకుల కలల భారతదేశాన్ని వీరు స్వార్థ రాజకీయాల వేదికగా మార్చేశారు" అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేస్తోందని, ఎన్నికల్లో బూత్ క్యాప్చరింగ్, డబ్బుల పంపిణీ, అధికార దుర్వినియోగం వంటి పద్ధతులతో ప్రజా తీర్పును మోసగించిందని కోటేశ్వరరావు మండిపడ్డారు. "ఎన్నికల యంత్రాంగం కళ్ల ముందే ఓట్ల చోరీ జరిగింది. అధికారంలో ఉన్న సిబ్బంది సహకారంతో ఫలితాలను తారుమారు చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి అవమానం" అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవినీతి, అహంకారం, మోసపు పాలనకు ప్రతీకగా మారిందని కోటేశ్వరరావు విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏవీ అమలు చేయలేదని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు నిరాశలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. "ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడేది బీజేపీ మాత్రమే. మేము ఓటు కోసం కాదు, దేశ గౌరవం కోసం, ప్రజల న్యాయం కోసం పని చేస్తాం. తెలంగాణలో ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం బీజేపీనే" అని నెల్లూరి కోటేశ్వరరావు తేల్చి చెప్పారు.ఆయన చివరగా కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి, "మీ గెలుపు మోసపూరితమే. దమ్ముంటే మళ్లీ ప్రజల ముందుకు వచ్చి ఎన్నికల్లో నిలబడి గెలిస్తేనే మీరు నిజమైన ప్రజా ప్రతినిధులవుతారు" అని సవాల్‌ను పునరుద్ఘాటించారు.

## పొంగులేటి ఆర్థిక సహాయం అందజేత



**నేలకొండపల్లి, మహా:** ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం ను పార్టీ నాయకులు అందించారు. మండలం లోని కొత్తకొత్తూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం ను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా కొత్తకొత్తూరు మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ మాట్లాడారు...మృతుల కుటుంబాలకు మంత్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆదేశాలు మేరకు ఆర్థిక .సహాయం ను అందించినట్లు తెలిపారు. బాధితులకు మంత్రి శ్రీనివాసరెడ్డి అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రతీ పేదవాడికి అన్ని సంక్షేమ పథకాలు అందించటంతో పాటు...ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొల్లగాని వెంకటరామారావు, రావెళ్ల జ్యోతిబస్సు, విజయ్కుమార్, రాగూర్ రాంసింగ్, నీలం నాగేశ్వరరావు, చెరుకూరి సురేష్, కంకణాల శివాజీ, వత్సవాయి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం లో అనారోగ్యాలతో మృతి చెందిన కుటుంబాలను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం పరామర్శించారు. భాగ్యనగర్ తండా లో కాంగ్రెస్ మండల మహిళా నాయకురాలు, గుగులోత్ నాగవేణి మామ, గుగులోత్ లాలు నాయక్ సంస్మరణ కార్యక్రమానికి హాజరైన వైరా ఎమ్మెల్యే, మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. కారేపల్లి లో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్ర ప్రకాష్, మేదర వీర ప్రతాప్, ఎండి హనీఫ్, పొలగాని శ్రీనివాస్ , మజీద్ పాష, షఫీ, వాంకుడోత్ గాంధీ, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.




# మానవత్వం మరిచిన ఖాకీ

## కట్నం కోసం భార్యను హింసించిన కానిస్టేబుల్

### మహిళా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు.. దళిత సంఘాలు ఆగ్రహం

**ఖమ్మం,మహా:** ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో అత్యంత అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. భార్యాభర్తల బంధానికి, పోలీస్ వ్యవస్థకే కళంకం తెచ్చేలా వ్యవహరించిన ఒక ఏఆర్ కానిస్టేబుల్ ఉదంతమిది. గత ఏడేళ్లుగా అదనపు కట్నం కోసం వేధిస్తూ, అక్రమ సంబంధం పెట్టుకున్న భర్త.. శుక్రవారం రాత్రి తన భార్యపై విచక్షణా రహితంగా దాడి చేశాడు. కాళ్లు పట్టుకుని వేడుకున్నా కనికరించకుండా, స్పృహ కోల్పోయే వరకు కొట్టి, వివస్త్రను చేసి మరీ హింసించిన కానిస్టేబుల్ పై ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీస్ ఉద్యోగం చేస్తూనే ఇంట్లో గూండాగిరి చేస్తున్న ఓ ఏఆర్ కానిస్టేబుల్ ఉదంతం ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. మధిరలోని బంజార కాలనీకి చెందిన వనమా శ్రీకాంత్ అనే ఏఆర్ కానిస్టేబుల్‌పై అదనపు కట్నం కోసం వేధింపులు, భార్యపై దారుణమైన దాడి, అక్రమ సంబంధం వంటి తీవ్ర ఆరోపణలతో ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. హన్మకొండకు చెందిన మౌనికతో ఏడేళ్ల క్రితం శ్రీకాంత్‌కు వివాహమైంది. శ్రీకాంత్, అతని తల్లి నాగమణి కలిసి గత కొంతకాలంగా మౌనికను అదనపు కట్నం కోసం వేధించడం మొదలుపెట్టారు. వీటికి తోడు, కానిస్టేబుల్ శ్రీకాంత్ వేరే స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకొని, ఇంట్లో భార్యతో అనుచితంగా ప్రవర్తించేవాడు. దళిత యువతి అయిన మౌనిక ఈ నరకాన్ని భరించలేక పలుమార్లు పంచాయితీలు పెట్టినా, ఉన్నతాధికారులను ఆశ్రయించినా శ్రీకాంత్ ప్రవర్తనలో మార్పు రాలేదు.



### పడకగదిలో కెమెరాలు, నరరూప దాడి

పోలీస్ ఉన్నతాధికారులు మాట్లాడి మౌనికను మళ్లీ మధిర పంపించినా, శ్రీకాంత్ మరింత రెచ్చిపోయాడు. శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో శ్రీకాంత్ తన భార్య మౌనికను ఇంట్లో గడియ పెట్టి మరీ దాదాపు రెండు గంటల పాటు విచక్షణా రహితంగా కొట్టాడు. ప్రాణం పోయేంతగా కొడుతుంటే... కాళ్లు పట్టుకొని వదిలిపెట్టమని వేడుకున్నా కనికరించకుండా ఒళ్లంతా పిడిగుద్దులతో గాయపరిచాడు. ఈ దాడిలో మౌనిక స్పృహ కోల్పోయేలా కొట్టినట్టు బాధితురాలు తెలిపింది. అంతేకాక, శ్రీకాంత్ తన పడకగదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, కెమెరాల ముందే భార్యతో అసహ్యంగా కాపురం చేస్తూ, వివస్త్రను చేసి మరీ దాడి చేసినట్టు మౌనిక తన ఫిర్యాదులో పేర్కొంది. ఉన్నతాధికారుల మాటలు ఏమాత్రం లెక్కచేయకుండా, తన పోలీస్ డ్రైవర్ ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని ఇంట్లో 'గూండాగిరి' చేసిన ఈ నరరూప రాక్షసుడి దారుణాలు ఇప్పుడు బయటపడ్డాయి.

### తక్షణ స్పందన, కేసు నమోదు...

ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న మౌనిక తన శరీరంపై ఉన్న గాయాలను చూపిస్తూ, తన గోడును వెళ్లబుచ్చుకుంది. బాధితురాలి ఆవేదన విన్న ఇన్స్పెక్టర్ ఎన్.చిట్టిబాబు వెంటనే స్పందించి, కేసు పూర్వపరాలు తెలుసుకున్నారు. ఏఆర్ కానిస్టేబుల్ వనమా శ్రీకాంత్, అతని తల్లి వనమా నాగమణిపై పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. అనంతరం, బాధితురాలు మౌనికను చికిత్స నిమిత్తం తక్షణమే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. డిప్యూటీ సీఎం ఇలాకాలోనే ఒక దళిత స్త్రీకి రక్షణ కరువవడంపై స్థానికులు, దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కీచక కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.






## ఫారెస్ట్ జోనల్ స్పోర్ట్స్‌లో సత్తా చాటిన జూలూరుపాడు

**జూలూరుపాడు, మహా:** కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అఫ్ ది గేమ్స్ అండ్ స్పోర్ట్స్ 2025 లో పాల్గొన్న జూలూరుపాడు రేంజ్ అటవీ అధికారులు సత్తా చాటారు. వివిధ కేటగిరులలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి పథకాలను సాధించారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాదరావు సీనియర్ వెటరన్ షార్ట్ పుట్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. సెక్షన్ ఆఫీసర్ మల్లయ్య డిస్క్ త్రో, నడక, పరుగు తదితర విభాగాలలో నాలుగు పథకాలు సాధించి స్పోర్ట్స్ లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచారు. వీరితోపాటు మండలానికి చెందిన నల్లబండబోడు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ చరణ్, పాపకొల్లు బీట్ ఆఫీసర్ విజయలక్ష్మి ఐదు, నాలుగు కిలోమీటర్ల విభాగాలలో ప్రధమ, ద్వితీయ బహుమతులను సాధించారు. అదేవిధంగా మార్చ్ ఫాస్ట్ టీం విభాగంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ కిషన్, కరీం, రహీం, విజయలక్ష్మి నరసింహారావు లు ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. స్పోర్ట్స్ లో పథకాలు సాధించిన జూలూరుపాడు ఫారెస్ట్ అధికారులను అటవీశాఖ ఉన్నతాధికారులు అభినందించారు.

## అర్చకుడి శ్రీమతికి గురుకుల టీచ్చర్‌గా ఉద్యోగం



**తల్లాడ, మహా:** మంగాపురం గ్రామానికి చెందిన రామాలయం అర్చకుడి శ్రీమతికి గురుకులలో టీచర్ ఉద్యోగం. తల్లాడ మండలం మంగాపురం గ్రామానికి చెందిన పరంకుశ రామకృష్ణ స్వామి అనే అర్చకుడు గ్రామంలోని రామాలయం నందు అర్చకుడిగా కొనసాగుతూ కొంతకాలం క్రితం మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నందు తెలుగు పండితుడిగా ఉద్యోగం సాధించాడు. తాను సాధించిన ఉద్యోగం తన శ్రీమతి ఝాన్సీ కూడా సాధించాలని పట్టుదలతో ఆమెను చదివించి ప్రభుత్వ పరీక్షలు రాయించగా ఇటీవల ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల టీచర్ పోస్టులో ఆంధ్రాలోని ఖమ్మంపాడు అనే గ్రామంలో ఎస్సీ గురుకుల లో తెలుగు పండితురాలుగా ఉద్యోగం సాధించారు. ఇటు పండితుడిగా అటు మంచి ఉపాధ్యాయుడుగా కొనసాగుతూ తన భార్యను కూడా ఉపాధ్యాయురాల పోస్టు సాధించడానికి తన వంతు సహకారం చేశారు. ఈ కార్యక్రమంలో మంగాపురం గ్రామస్తులు దుగ్గిదేవర నరసింహారావు, పరుచూరి. రామకృష్ణ,గాదె. నరేష్,వేణు, రామారావు, పరుచూరి. సతీష్, గాదె. రాంబాబు, పి. రామకృష్ణ, నరసింహారావు, బ్రమ్మం, శేషయ్య,పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కు సోషల్ వర్కర్ లతీఫ్ చేయూత

**వైరా, మహా:** ఆటో డ్రైవర్ కు సోషల్ వర్కర్ తోటి ఆటో డ్రైవర్ లతీఫ్ చేయూతనందించి మానవత్వం చాటుకున్నారు. మండల పరిధిలోని నారపనేని పల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మొగునూరి రాజు గత పది రోజుల క్రితం పొలం దగ్గరకు వెళ్లి తిరిగి వస్తుండగా అకస్మాత్తుగా స్పృహ తప్పి కింద పడిపోయాడు గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఖమ్మం హాస్పిటల్ కి తీసుకువెళ్లి పరీక్షలు చేయించి మెదడులో రక్తం గడ్డకట్టి ఆపరేషన్ చేశారు విషయం తెలుసుకున్న సోషల్ వర్కర్ లతీఫ్ ఆదివారం హాస్పటల్ నుండి ఇంటికి వచ్చిన ఆటో డ్రైవర్ మొగునూరి రాజును తోటి డ్రైవర్లతో కలిసి రాజు ఇంటికి వెళ్లి పరామర్శించి 1000. రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు ఈ సందర్భముగా ఆయన వెంట తోటి ఆటో డ్రైవర్లు . రాంబాబు. జై కృష్ణ. నారపోగు శ్రీధర్ . శోభన్ బాబు. తదితరులు పాల్గొన్నారు .



# సత్తుపల్లిలో అడవి దుప్పిపై కుక్కల దాడి



**ఖమ్మం,మహా:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని జలగం నగర్ కాలనీలో ఆదివారం ఓ అడవి దుప్పి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడింది. ఘటనను గమనించిన స్థానికులు దుప్పిని కాపాడి ఓ ఇంట్లో నిర్భంధించి అటవీ అధికారులకు సమాచారం అందించారు. తదుపరి ఫారెస్ట్ అధికారులు అక్కడికి చేరుకొని దుప్పిని రెస్క్యూ చేసి చికిత్స అందిస్తున్నారు. కోలుకున్న తర్వాత దుప్పిని నీలాద్రి పార్క్‌లో వదిలివేయనున్నట్లు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు జలగం నగర్‌కు ఆనుకుని ఉన్న అర్బన్ పార్క్ నుండి దుప్పి బయటకు వచ్చి కుక్కల బారిన పడిందని తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నా అటవీ శాఖ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు జంతుప్రేమికులు ఆరోపిస్తున్నారు. అర్బన్ పార్క్ చుట్టూ సరైన కంచె, భద్రతా ఏర్పాట్లు లేకపోవడం వల్లే దుప్పులు జనావాసాల్లోకి వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# ఖమ్మం వీడియోస్ కాలనీ రణరంగం

**ఖమ్మం,మహా:** ఖమ్మం నగర నడిబొడ్డున ఉన్న అత్యంత ఖరీదైన వీడియోస్ కాలనీ ఇప్పుడు మాఫియా కార్యకలాపాలు, బహిరంగ దాడులకు కేంద్రంగా మారి భయాందోళనలు సృష్టిస్తోంది. దాదాపు రూ.200 కోట్ల విలువైన కుటుంబ ఆస్తి వివాదంపై గత నెల రోజులుగా ఉద్రిక్తతలు నెలకొనగా, ఇటీవల పరిణామాలు ఈ సమస్యకు రాజకీయ రంగు పులిమి, హింసాత్మక ఘర్షణలకు దారితీశాయి.

## మహబూబాబాద్ నేత జోక్యంతో రణరంగం

అన్నదమ్ముల మధ్య మొదలైన ఈ ఆస్తి తగాదాలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఓ ప్రముఖ నేత జోక్యం చేసుకోవడం వివాదాన్ని మరింత రాజుకునేలా చేసింది. ఖమ్మం కార్పొరేటర్ మంజుల భర్త, కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని నరేందర్‌ను సదరు మహబూబాబాద్ నేత శుక్రవారం రాత్రి ఫోన్ ద్వారా తీవ్రంగా బెదిరించినట్లు సమాచారం. ఈ బెదిరింపుల పర్యవసానంగా శనివారం ఉదయం పరిస్థితి అదుపుతప్పింది.

## దాడి దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు

శనివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో నరేందర్‌ను పోలీసులు విచారణ పేరుతో అదుపులోకి తీసుకోగా, అదే సమయానికి అక్కడికి చేరుకున్న మహబూబాబాద్‌కు చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు తాళ్లూరి గంగాధర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడి దృశ్యాలు మొత్తం స్థానికంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి.

## పోలీసులపైనే ఎదురుదాడి - స్థానికుల్లో భయాందోళన.

దాడి సమాచారం ఆలస్యంగా అందుకున్న పోలీసులు వీడియోస్ కాలనీకి చేరుకోగా, అక్కడ పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.



ఆశ్చర్యకరంగా, కొంతమంది అల్లరి మూకలు పోలీసులపైనే ఎదురుదాడికి యత్నించడంతో, పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది. "తమను కాపాడాల్సిన పోలీసులకే రక్షణ కరువైందంటే, తమ పరిస్థితి ఏంటని" కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. బయటి ప్రాంతాల వ్యక్తులు కాలనీలో అడ్డా వేసుకుని, రాత్రంతా గొడవలకు, బెదిరింపులకు పాల్పడుతున్నారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

## కార్పొరేటర్ దంపతుల అరెస్ట్, ఆందోళన

మిక్కిలినేని నరేందర్‌పై దాడి ప్రయత్నాన్ని నిరసిస్తూ శనివారం సాయంత్రం నుంచి కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల తన వర్గీయులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం కూడా కొందరు వ్యక్తులు నరేందర్ ఇంటిపై దాడికి ప్రయత్నించడంతో పరిస్థితి మరింత భయానకరం అయ్యింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి, ఇరువర్గాలను అదుపు చేసే ప్రయత్నంలో కార్పొరేటర్ మంజుల నరేందర్, ఆమె భర్త, కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని నరేందర్‌ను అదుపులోకి తీసుకొని రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## పోలీసుల వైఖరిపై తీవ్ర విమర్శలు

పోలీస్ స్టేషన్ వద్ద కార్పొరేటర్ మంజుల విలేకరులతో మాట్లాడుతూ పోలీసుల వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు. "గత 32 రోజులుగా వీడియోస్ కాలనీలో చెరుకూరి సుజాత, చంద్రశేఖర్ దంపతు లు రౌడీలతో ఇష్యూ చేస్తున్నారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినా వారిపై చర్యలు తీసుకోవడం లేదు" అని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాకేష్ పై డోర్నకల్ రౌడీలు దాడి చేశారని, అతని పరిస్థితి కూడా తెలియట్లేదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఖమ్మంలో ఎప్పుడూ లేని విధంగా రౌడీ బ్యాచ్‌లు తిరుగుతున్నా పోలీసులు పట్టించుకోవట్లేదని, తనకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని ఆమె అన్నారు. ఈ రూ.200 కోట్ల ఆస్తి వివాదంపై తక్షణం చర్యలు తీసుకోకపోతే, ఖమ్మం నగరంలో శాంతిభద్రతల పరిస్థితి మరింత జటిలమయ్యే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## గుర్తు తెలియని లారీ ఢీ:యువకుడికి గాయాలు

**ముదిగొండ,మహా:** గుర్తుతెలియని లారీ ఓ యువకుడుని ఢీ కొట్టిన సంఘటన ముదిగొండ పారిశ్రామిక ప్రాంతంలో ఆదివారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా...గోకినేపల్లి గ్రామానికి చెందిన పచ్చిపాల కృష్ణ అనే యువకుడు ముదిగొండ పారిశ్రామిక ప్రాంతంలో టిప్పర్ డ్రైవర్గా పనిచేస్తున్నారు. డ్యూటీ దిగి సాయంత్రం వేళలో తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతున్న క్రమంలో ఖమ్మం వైపు వెళుతున్న గుర్తుతెలియని ఓ లారీ ఒరిస్సా దాబా సమీపంలో ఢీకొట్టగా బైక్ పై నుండి రోడ్డు మీద బలంగా పడటంతో రెండు కాళ్లు కు గాయాలు కాగా స్థానికులు కృష్ణను 108లో వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రి తరలించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు.



# మంత్రులు మానసికయుద్ధం

**ఖమ్మం,మహా:** ఖమ్మం జిల్లా రాజకీయాల్లో మరోసారి కాంగ్రెస్ వర్గ పోరు గట్టిగా వినిపిస్తోంది. సాధారణంగానే వర్గ పోరుకు చిరునామాగా ఉన్న ఖమ్మం కాంగ్రెస్, తాజాగా డీసీసీ (జిల్లా అధ్యక్ష) పదవి కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వర్గాల మధ్య జరుగుతున్న “అంతర్గత బల ప్రదర్శన”తో అట్టుడుకుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక, జిల్లా నాయకత్వాన్ని కైవసం చేసుకునేందుకు జరుగుతున్న ఈ పోటీ, కేవలం ఒక పదవి కోసమే కాదు.ఇది భవిష్యత్తులో జిల్లా కాంగ్రెస్ కమాండ్‌ను ఎవరు నిర్వహిస్తారనే అత్యంత కీలకమైన రాజకీయ, ‘మానసిక యుద్ధం’. ఆదివారం వైరా నుంచే ఇద్దరు కీలక వర్గాల ప్రతినిధులు నామినేషన్లు దాఖలు చేయడం, పార్టీ లోపలి సమతుల్యతను ఒక్కసారిగా కుదిపేసింది. ఖమ్మంలో నివురు గప్పిన నిప్పు... రాజుకుంది తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మధ్య ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ (టీడీసీసీ) అధ్యక్ష పీఠం కోసం జరుగుతున్న పోరు, ఇప్పుడు ఒక సాధారణ అంతర్గత ఎన్నిక కాదు. ఇది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ భవిష్యత్తు దిశానిర్దేశాన్ని నిర్ణయించే ‘మానసిక యుద్ధం’. ‘అధికారం ఎవరిదైనా, ఖమ్మం మాత్రం నాదే’ అనే పాత నానుడిని కాంగ్రెస్ వర్గాలు మరోసారి నిజం చేశాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా, ఖమ్మం కాంగ్రెస్‌లో నేతలు ఏకతాటిపైకి రాలేకపోతున్నారనే నిజాన్ని టీడీసీసీ అధ్యక్ష ఎన్నికలు స్పష్టంగా బహిరంగపరిచాయి. జిల్లా రాజకీయాలను నాలుగు దశాబ్దాలుగా శాసిస్తున్న భట్టి విక్రమార్క ఒకవైపు, కొత్త తరం రాజకీయాలకు, ఆర్థిక బలానికి ప్రతీకగా నిలుస్తున్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోవైపు నిలబడటంతో, టీడీసీసీ పీఠం ఇప్పుడు జిల్లా కాంగ్రెస్ కమాండ్‌ను దక్కించుకోవడానికి జరుగుతున్న ‘గౌరవ పోరాటం’గా మారింది.



జిల్లా అధ్యక్ష పదవి అనేది కేవలం ఒక నియామకం మాత్రమే కాదుబీ జిల్లాలోని మండల, పట్టణ కమిటీల నియామకాలు, భవిష్యత్తులో జరగబోయే మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల టికెట్ల పంపిణీపై పరోక్షంగా పూర్తి పట్టు సాధించే అధికారం ఈ పీఠానికే ఉంటుంది. అందుకే, ఈ పోరును కాంగ్రెస్ అధిష్టానం కేవలం ‘సాధారణ ఎన్నిక’గా కాకుండా, జిల్లా భవిష్యత్తు శక్తి సమీకరణంగా చూడాల్సి ఉంది. వీరిద్దరూ తమ అభ్యర్థులను వైరా నుంచే రంగంలోకి దించడం వ్యూహాత్మకంగా అతి ముఖ్యమైన పరిణామం. భట్టి వర్గం వ్యూహాత్మకంగా ‘పాత కాంగ్రెస్ నిష్ఠ’, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తోంది. ఉప ముఖ్యమంత్రి పదవి, శాసనసభాపక్ష నేతగా అనుభవం, వైరా ఎమ్మెల్యే రాందాస్ వంటి సిట్టింగ్ ఎమ్మెల్యేల మద్దతుతో, పార్టీ పట్ల నిబద్ధత ఉన్న సీనియర్‌గా నూతి సత్యనారాయణను బరిలోకి దించారు. దీనికి ప్రతిగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వర్గం ‘కొత్త బలం’, డైనమిక్ నాయకత్వంను స్థాపించాలని పట్టుబడుతోంది. మంత్రి పదవి, పార్టీలో చేరికల ద్వారా పెరిగిన బలం, ఆర్థిక వనరుల సమీకరణ సామర్థ్యంతో, గెలిపించే సత్తా ఉన్న నూతకాని జైపాల్‌ను ముందుకు తెచ్చారు. ఈ నామినేషన్ల ద్వారా రెండు వర్గాలు పార్టీ శ్రేణులకు అంతర్గత సందేశాలను పంపుతున్నాయి. భట్టి వర్గం, ‘పార్టీ మూలాలను కాపాడాలి. నేను ఉన్నంత వరకు జిల్లాలో క్రమశిక్షణ ఉంటుంది’ అనే సందేశాన్నిస్తుంది. అంటే, పదవులు పార్టీ కోసం కష్టపడిన వారికి దక్కాలి అనేది వారి ప్రధాన వాదన. మరోవైపు, పొంగులేటి వర్గం, ‘జిల్లా కాంగ్రెస్‌కు కొత్త రక్తం కావాలి. పార్టీని గెలిపించే సత్తా ఉన్నవారు నాయకత్వం వహించాలి’ అనే వాదనతో ముందుకు వస్తోంది. ప్రస్తుత రాజకీయాల్లో గెలుపు గుర్రాలు, ప్రజల్లో పట్టున్న వారికి పగ్గాలు ఇవ్వాలి అనేది వారి పట్టుదల. ఇరు వర్గాలు వైరా నుంచే అభ్యర్థులను ఎంపిక చేయడం, ఆ కీలక నియోజకవర్గంపై పట్టు నిరూపించుకోవాలనే పంతాన్ని, పరస్పర బలాన్ని అక్కడే దెబ్బతీయాలనే వ్యూహాన్ని తెలియజేస్తోంది.

## అధిష్టానంపై పెరిగిన ఒత్తిడి...

ఏఐసీసీ పరిశీలకుడు కే. మహేందర్ ముందే నామినేషన్ల ఘట్టం జరగడం, పార్టీ అధిష్టానాన్ని తీవ్రమైన డైలమాలో పడేసింది. అధిష్టానం నిర్ణయం ఒకే వర్గానికి మొగ్గు చూపితే, ఓటమి పొందిన వర్గం నుండి తీవ్ర అసంతృప్తి తలెత్తే ప్రమాదం ఉంది. ఇప్పటికే అంతర్గత కలహాలతో సతమతమవుతున్న పార్టీలో, ఈ పోటీ రాష్ట్రస్థాయిలో రెండు శక్తివంతమైన మంత్రుల మధ్య విభేదాలను మరింత పెంచుతుంది. అధిష్టానం ఈ రెండింటిలో దేనికి ప్రాధాన్యత ఇస్తుందనేది ఖమ్మం రాజకీయాల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. సమతుల్యత దెబ్బతింటే, ఈ వర్గ పోరు ‘సుప్త చేతన’ స్థితి నుంచి బయటపడి, భవిష్యత్తులో మరింత తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉంది.

## ఖమ్మం కాంగ్రెస్ భవిష్యత్తుకు వైరా తీర్పు

వైరా నుంచి ఇద్దరు శక్తివంతమైన నేతల నామినేషన్ల వెనుక ఉన్న అసలు ఉద్దేశం టీడీసీసీ అధ్యక్ష పీఠంపై ఆధిపత్యం మాత్రమే కాదు. ఇది రాబోయే స్థానిక, సార్వత్రిక ఎన్నికల కోసం జిల్లాలో టికెట్ల కోసం లాబీయింగ్‌కు తొలి అడుగు. ఈ పోటీలో ఎవరు గెలిచినా, ఖమ్మం కాంగ్రెస్ ఇకపై ‘వైరా’ తీర్పుతోనే ముందుకు సాగబోతోంది. గెలిచిన వర్గం జిల్లాలో పట్టు సాధిస్తుంది. ఓడిన వర్గం తాత్కాలికంగా అసంతృప్తి చెందినా, పార్టీలో సమతుల్యత దెబ్బతినకుండా అధిష్టానం వ్యవహారం చకపోతే, ఈ వర్గ పోరు తీవ్రమై పార్టీకి నష్టం కలిగించవచ్చు. ఖమ్మం కాంగ్రెస్ గుండె చప్పుడు ఇప్పుడు వైరా కేంద్రంగా బలంగా వినిపిస్తోంది.

# ఈ ఘనత ఆయిల్ ఫెడ్‌కే దక్కుతుంది

**దమ్మపేట ,మహా:** ఆయిల్ ఫెడ్ చరిత్రలోనే సుస్థిరమైన స్థానం సంపాదించిన అప్పారావు పేట పామాయిల్ ఫ్యాక్టరీ అధికారులను ,సిబ్బంధిని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తో కలిసి అశ్వారావుపేట శాసన సబ్యులు జారె ఆదినారాయణ , జిల్లా కలక్టర్ జితేష్. వి.పాటిల్ ఆదివారం మండలంలోని అప్పారావు పేట పామాయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయిల్ ఫామ్ రైతుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా దశాబ్ధి కాలంలో మూడు లక్షల మెట్రిక్ టన్నుల పామాయిల్ ఫ్రూట్ ను దిగుమతి చేసుకొని లక్ష్యం పూర్తి చేసిన సందర్భంగా రాష్ట్ర మంత్రి చేత భారీ కేక్ కటింగ్ చేయించారు. అనంతరం వివిద ప్రాంతాలనుండి వచ్చిన పామాయిల్ రైతులతో వారి వారి అనుభవాలను పంచుకున్నారు. వారిలో డివిజనల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి సూచించిన రైతులను ఎవరైతే ఎకరాకు అత్యధిక టన్నుల పామాయిల్ ఫ్రూట్స్ ను దిగుమతి చేస్తున్నారో ఆ రైతులను గుర్తించి వారికి సభావేదికపై సన్మానం గావించారు. ఆంధ్రా ,ఇతర జిల్లా ల నుండి పామాయిల్ రైతాంగం అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ములకలపల్లిలో మరొక ఫ్యాక్టరీకి సిగ్నల్ : తుమ్మల

10వేల ఎకరాల్లో పామాయిల్ సాగు దాటితే ములకలపల్లిలో మరో ఫ్యాక్టరీ కి అనుమతి ఇస్తాం అంటూ మంత్రి తుమ్మల ప్రసంగించారు. ఇంపోర్ట్స్ డ్యూటీ పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామన్నారు. దాని వలన ఇతర దేశ పంటల ఉత్పత్తుల పై ఆధారపడాల్సి న అవసరం లేదన్నారు. ఇప్పటికే మామిడి ,జీడిమామిడి రైతులు పామాయిల్ సాగు వైపు దృష్టి సారిస్తున్నారని తెలిపారు. పామాయిల్ సాగుతో పాటుగా అంతర్ పంటలను కూడా ప్రోత్సహించాలని రైతులకు సూచించారు. మొక్క దశలో ఉన్నప్పుడే బలంగా పెంచాలని ,అందుకోసం సేంద్రియ పద్దతినే ఎంచుకోవడం అవసరమన్నారు. నేటి రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పామాయిల్ సాగు ఒక్కటే నంబర్ వన్ గా నిలిచిందని , దేశంలోనే త్వరలో అత్యున్నత స్థానంలో పామాయిల్ రైతాంగం నిలబడాలని ఆకాంక్షించారు. అతి తక్కువ కాలంలోనే దశాబ్ది కాలంలో అనుకున్న లక్ష్యం మూడు లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి సాదించడం పట్ల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ తో సహా అధికారులను ,సిబ్బందిని అభినందించారు.అప్పారావు పేట ,అశ్వారావుపేట లలో కాలష్య నియంత్రణ కోసం ఫ్యాక్టరీ నిబంధనల మేరకు అభివృద్ధి చేయాలని మంత్రి ఆదేశించారు.

## ఫ్యాక్టరీ లో మెకానికల్ ఇంజనీర్లను అపాయింట్ చేయండి : మంత్రి

ఫ్యాక్టరీలో అత్యధిక పనిభారం పెరిగిందని ,ప్రస్తుతం ఉన్న టెక్నీషియన్ లకు ఉద్యోగ ఉన్నతులు కల్పించాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్తీక్ మంత్రిని కోరడంతో , స్పందించిన మంత్రి మెకానికల్ విభాగంలో అర్హులైన వారి నుండి ధరఖాస్తులు స్వీకరించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చైర్మన్ రాఘవరెడ్డి ని ఆదేశించారు.

## రైతులకు తలమానికంగా పామాయిల్ సాగు: ఎమ్మెల్యే

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నే పామాయిల్ సాగు రైతులకు ఒక వరంగా నేడు సాగులో ఉందని , తలమానికంగా మారిందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంత్రి తుమ్మల ఈ ప్రాంతంలో పామాయిల్ సాగు విస్తరణకు విషేశంగా కృషి చేస్తున్నారంటూ ప్రశంసించారు.తాను మొదటిసారిగా పామాయిల్ పంట డబ్బుతో కార్ కిస్తీ చెల్లించానంటూ నాటి ఆర్ధిక ఒడిదుడుకులు గురించి కళ్ళు చెమర్చేవిదంగా ప్రసంగించారు.ఫ్యాక్టరీ నిర్మాణ నిబంధనలకు అనుగుణంగా పరిసర ప్రాంతాలలో కాలుష్య నివారణకు చేపట్టాల్సిన కార్యక్రమాలు అమలు చేయాలని మంత్రి ని కోరారు. అశ్వారావుపేట ,దమ్మపేట మండలాల్లో హార్టికల్చర్ హబ్ ను ఏర్పాటు చేయాలని ,ములకలపల్లిలో మరొక ఫ్యాక్టరీ కి అనుమతులు ఇవ్వాలని వ్యవసాయ మంత్రిని కోరారు.

## ఆహారపంటలపై కూడా దృష్టి పెట్టండి: కలక్టర్ పాటిల్

పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచుకుంటూనే ఆహార పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని కలక్టర్ జితేష్ .వి.పాటిల్ రైతులకు సూచించారు. ప్రత్తి ,మినప ,మిర్చి ,మొక్కజొన్న పంటలను కూడా ప్రోత్సహించాలని కోరారు. అలాగే ఉపాది హామీ వంటి ప్రభుత్వ సంక్షేమ పధకాలను ఉపయోగించుకొని మేకల పెంపకం ,పుట్టగొడుగుల సాగు , ములగసాగు ,కోళ్ళఫారాలు,పుట్టతేనె పెంపకాలు, కౌజు పిట్టల ఫామ్స్ వంటివి ప్రోత్సహించాలని రైతులను కోరారు.